


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

బుధవారం 25 ఫిబ్రవరి 2026   6 పేజీలు




### ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నిజామాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీ.ఎస్ రామకృష్ణారావు సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సీఎస్ (మిగతా 2లో)




### రామునికి రాక్షసులకు మధ్య

# జరుగుతున్న యుద్ధం

### - రేవంత్ రెడ్డి నీ ఓడించినందుకే కామారెడ్డి ప్రజలపై కక్ష కట్టారు
### - కొడంగల్‌కి నిధులు కామారెడ్డికి గొడవలు
### - కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదు
### - బీజేపీ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం
### - ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి కి ప్రయత్నించిన నేపథ్యంలో గత మూడు రోజులు గృహనిర్బంధంలో ఉన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డికి మద్దతుగా ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు రావడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ క్యాంపు కార్యాలయంపై (మిగతా 2లో)



### రోడ్డు ప్రమాదాలు జరగకుండా

# కట్టుదిట్టమైన భద్రత చర్యలు

### - జిల్లా స్థాయి డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా స్థాయి డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రోడ్డు భద్రతపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైవేలపై స్పీడ్ లిమిట్ బోర్డులను స్పీడ్ గన్ పాయింట్‌కు రెండు నుంచి మూడు వందల మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రదేశాలలో కామారెడ్డి పోలీసులు 22 ప్రాంతాలలో రోడ్ సేఫ్టీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్పీడ్ తగ్గించేందుకు రేడియం లైట్లతో డ్రమ్ములు ఏర్పాటు చేయడం, రోడ్డుపైకి వచ్చిన ముళ్లపదార్థాలను తొలగించడం, స్టాపర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అదేవిధంగా నేషనల్ హైవే 44 పై కొనసాగుతున్న అండర్‌పాస్‌లు మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలపై పోలీసు (మిగతా 2లో)





### పైపు లైన్ లీకేజీ నల్ల ట్యాపుల

# సమస్యను పరిష్కరించిన అధికారులు

**సూర్య కమ్మర్ పల్లి**

**సూర్య ఎఫెక్ట్**

కమ్మర్ పల్లి మండలం హసకొత్తూర్ గ్రామంలోని చిన్న మోరీ కాలువ నుండి మారుతీ నగర్ కాలనీకి వెళ్ళే పైపు లైన్ లీకేజీనీ సమస్యను మరియు ఇతర అన్ని లీకేజీ అధికారులు స్పందించి దగ్గర ఉండి సమస్య పరిష్కరించారు. మంగళవారం సూర్యలో దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు ఎంపిడిఓ చింత.రాజ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి నవీన్ స్పందించి ఆఘ మేఘాల గాబరా గాబరా మీద పైపు లైన్ లీకేజీ మరియు నల్ల ట్యాపుల, డ్రైనేజీ,వైకుంఠ ధామం సమస్య మరమ్మత్తులు వెంట ఉండి మరి చేయించారు. గ్రామ ప్రజలు,సమస్య పరిస్కారమైన కాలనీ వాసులు సూర్యదిన పత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

### ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాల్లోకి

# సెల్ ఫోన్లు అనుమతించకూడదు

### - సీ.ఎస్‌లు, డిపార్ట్ మెంటల్ అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఆదేశాలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పదవ తరగతి వార్షిక పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో పాటు పరీక్షల నిర్వహణ విధులు నిర్వర్తించే చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లకు కూడా సెల్ ఫోన్ అనుమతించబడదని స్పష్టం చేశారు. మార్చి 14 నుండి ప్రారంభం కానున్న ఎస్సెస్సీ వార్షిక పరీక్షలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులతో కలెక్టర్ సమావేశమై దిశానిర్దేశం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రశ్నపత్రాల (మిగతా 2లో)



# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

దృష్టికి తెచ్చారు. ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మొత్తం 36,963 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 58 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 24,542 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరు కానున్నారని, 144 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని సూచించామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించామ న్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావర ణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి కుమార్, డీఈఓ అశోక్, డీపీఓ శ్రీనివాస్ రావు, ఆర్టీసీ ఆర్.ఎం జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్లు జాదవ్ కృష్ణ, గంగాధర్, ఉమా మహేశ్వర్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన బోరు బావి నీ ప్రారంభించిన సర్పంచ్

**సూర్య వేల్పూర్**



రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రామన్నపేట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బోరుబావిని వేయించారు. ఇట్టి బోరుబావిని పనులను సర్పంచ్ బేల్దారి నవీన్ ప్రారంభించారు. ప్రజలకు ఇప్పటివరకు తాగునీటి సమస్య నీటి ఎద్దడి ఉండటం వల్ల ఇబ్బందులు కలిగినవని మళ్లీ ఆ సమస్యను తలెత్తకుండా బోరుబావిని వేయించినట్లు తెలిపారు. బోరు బావి వేయించడంతో పుష్కలంగా నీరు వచ్చినట్లు తెలిపారు. బోర్ వేయించడం వల్ల గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు శివరాజ్, అనిత, గౌతమీ, పాల్గొన్నారు.

## రామునికి రాక్షసులకు మధ్య జరుగుతున్న యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

దాడులు అన్యాయం, అక్రమం అని ఖండించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం షబ్బీర్ అలీ నీ అడ్డం పెట్టుకొని ప్రోటోకాల్ పాటించడం లేదు ఇకపై యుద్ధమే ఉంటుంది. అది రామునికి రాక్షసులకు మధ్య జరుగుతున్న యుద్ధం అని అన్నారు. రేవంత్ రెడ్డి నీ ఓడించినందుకే కామారెడ్డి ప్రజలపై కక్ష కట్టారని అన్నారు. కొడంగల్ కి నిధులు తీసుకెళ్తున్న రేవంత్ రెడ్డి కామారెడ్డి కి గొడవలు తెస్తున్నారని అన్నారు. బీజేపీ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయమే గెలుస్తుందని జోస్యం చెప్పారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

శాఖ త్వరితగతిన ఏ అర్ టీ నివేదికలను సేకరించి సమర్పించాలని ఆదేశించారు.అనంతరం జరిగిన ఎన్ సి ఓ ఆర్ డి నార్కోటిక్ కోఆర్డినేషన్ సమావేశంలో మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా మానసిక వైద్యులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, రోడ్డు రవాణా అధికారి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి తదితర సభ్యులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.మత్తు పదార్థాలపై యుద్ధం -- మత్తు పదార్థాల రహిత కామారెడ్డి” లక్ష్యంగా ప్రతి శాఖ తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అక్రమ రవాణా , వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, అడిషనల్ ఎస్పీ ఆర్ అండ్ బి ఈఈ మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతించకూడదు

(మొదటి పేజీ తరువాయి)

లీకేజీ వంటి వాటికి ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను లోనికి అనుమతించ కూడదని, ఒకవేళ ఎవరైనా తీసుకువస్తే మెయిన్ గేటు వద్దనే స్వాధీనం చేసుకుని డిపాజిట్ చేసుకునేలా అన్ని సెంటర్ల వద్ద ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎలాంటి అనుమానాలు, విమర్శలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించడంలో సీ.ఎస్ లు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. తప్పనిసరిగా తగిన పోలీసు బందోబస్తు మధ్యనే ప్రశ్న పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. బయటి వ్యక్తులు ఎవరూ పరీక్షా కేంద్రాల లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, పరీక్షా సమయం ముగిసేంత వరకు లోపలి వ్యక్తులు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. విద్యార్థులు కనీసం అర గంట ముందే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రానికి చేరుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పరీక్షలు నిర్వహిస్తున్న ప్రతి గదిలోనూ తప్పనిసరిగా తగినంత వెలుతురు, తాగునీటి వసతి, సానిటేషన్ ను చక్కబెట్టుకోవాలని, ముందుగానే ఎగ్జామ్ సెంటర్లను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఓ ఎం ఆర్ షీట్స్, ఫర్నీచర్ సరిపడా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. అవకతవకలకు తావు కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పరుమళ్ల,మెంగారం గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు.మంగళవారం ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి మస్టర్లు,పరిశీలించి కూలీలతో మాట్లాడారు.పనుల్లో సమయ వేళలు పాటించి ఎండనుండి రక్షించుకోవా లని కూలీలకు సూచించారు.పరుమల్ల గ్రామంలో 70 మంది,మెంగారం గ్రామంలో 100 మంది కూలీలు పాల్గొన్నారని పేర్కొన్నారు.వీరి వెంట ఉపాధి హామీ క్షేత సహాయకులు,ఉపాధి కూలీలు ఉన్నారు.

## అత్యంత వైభవంగా ఎల్లమ్మ బోనాలు

**సూర్య రాజంపేట్:**



మండలంలోని తలమడ్ల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 13వ వార్షికోత్సవ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ బోనాల వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ మేరకు ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. మంగళవారం ఉదయం అమ్మవారికి పురోహితునిచే ప్రత్యేక పూజలు, అభిషేకం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించుకున్నారు. సాయంత్రం మహిళలు పట్టు వస్త్రాలు ధరించి బోనం కుండలను అలంకరించి ర్యాలీగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నరు. ర్యాలీలో డప్పు వాయిద్యాలతో, బైండ్ల ల్లో ప్రదర్శన యువతీయువకుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, సీ.పీలతో భేటీ అయిన రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ మంగళవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయిచైతన్యలతో భేటీ అయ్యారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ఉద్దేశించిన కార్యక్రమాలు పకడ్బందీగా అమలయ్యేలా చొరవ చూపాలని, మైనార్టీల భద్రతకు, బాధితులకు న్యాయం కల్పించేందుకు కృషి చేయాలని చైర్మన్ ఈ సందర్భంగా సూచించారు. మైనార్టీ విద్యాలయాలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చూడాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. చైర్మన్ వెంట జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి ఉన్నారు

## నూతన డి ఎం & హెచ్ ఓ అధికారిగా రవీందర్ గౌడ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ అధికారిక ఇంతకు ముందు పని చేసిన డాక్టర్ విద్య బదిలీపై వెళ్లగా ఆమె స్థానంలో మహబూబ్నగర్ జిల్లాకు చెందిన డాక్టర్ రవీందర్ గౌడ్ కామారెడ్డికి ప్రమోషన్పై జిల్లా డిఎంహెచ్ఓ అధికా రిగా నియమితులయ్యారు ఈ సందర్భంగా మంగళవారం రోజున కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ ను కలిసి పూల మొక్కను అందించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ప్రధానమైన శాఖ వైద్య శాఖ అని దానికి తమరు పూర్తి న్యాయం చేయాలని ఆయన సూచించారు అనంతరమైన కార్యాలయానికి వెళ్లి పూర్తి సిబ్బందిపై ఆరా తీశారు.

## ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడి మృతి

**సూర్య- బిక్కనూర్**



ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జంగంపల్లి గ్రామానికి చెందిన రాజ్ కుమార్ (23) అనే యువకుడు పని నిమిత్తం మెదక్ జిల్లా రామయంపేట్ పట్టణానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో గ్రామ శివారుకు చేరుకోగానే ఒక్కసారిగా తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## మైనార్టీల అభివృద్ధిపై సమీక్షించిన మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిక్ అన్సారీ మంగళవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు.కామారెడ్డి జిల్లా యందు మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సమీక్షించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు.ఇట్టి కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ, జయరాజ్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, బషీర్ ఆర్ఎల్సి, విజిలెన్స్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అపూర్వ ఘన స్వాగతం పలికినా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**సూర్య బాల్కొండ / మెండోరా**



విద్యార్థి ఉద్యమ నాయకుడు, మాజీ ఎంపీ, మాజీ విప్ బాల్క సుమన్ పై అక్రమ కేసులు బనాయించి ఆదిలాబాద్ సెంట్రల్ జైలు లో నిర్బంధించిన నేపథ్యంలో,ఈ అన్యాయాన్ని ఖండిస్తూ జిల్లా జైలు లో ఉన్న బాల్క సుమన్ ను కలిసి పరామర్శించడానికి బాల్కొండ నియోజకవర్గం మీదుగా ఆదిలాబాద్ వెళుతున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని,మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని పోచంపాడ్ X రోడ్ వద్ద అపూర్వ స్వాగతం పలికిన నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం...

## - పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్...

**సూర్య-నవీపేట్**

ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్ష సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. తొలి రోజు ప్రథమ సంవత్సరం తెలుగు, సంస్కృతి, హిందీ పరీక్షలు జరగనుండగా, ఈనెల 26 నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరగనున్నాయి. ఈ యొక్క పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని, ఉదయం 8:15 నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. 9 గంటల తర్వాత 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఉంటుందని ఆ



తరువాత నిమిషం ఆలస్యమైనా పరీక్ష రాసేందుకు అనుమతించబోమని స్పష్టం చేశారు. మండలంలో గల తెలంగాణ ఆదర్శ కళాశాల, కేజీబీవీ, నవోదయ జూనియర్ కళాశాల చెందిన మొత్తం ప్రథమ సంవత్సరం 269 ద్వితీయ సంవత్సరం 173 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు మరియు త్రాగునీరు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. పరీక్ష పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్ లో భద్రపరిచామని, అరగంట ముందు పరీక్ష కేంద్రానికి పరీక్ష పత్రాలు కట్టుదిట్టమైన భద్రత మధ్య చేరుతాయని తెలిపారు. బుధవారం నుంచి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్ మెంటల్ అధికారి తిరుపతి, ఉపాధ్యాయులు నితిన్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు నిబంధనలు పాటించాల్సిందే..**

పరీక్ష కేంద్రానికి వచ్చే విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్ లు, డిజిటల్ వాచీలు తీసుకురావద్దని అధికారులు స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఇప్పటికే నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసిందని పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ కొనసాగుతుందని పేర్కొన్నారు.

## విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనం తెలియజేసే విధంగా, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల వేషాధారణతో రామాయణాన్ని నృత్య ప్రదర్శనతో వివరించారు. విద్యార్థులు వేసిన వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు భాష పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామని, విద్యార్థులు తెలుగు భాష పై చేసిన కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రొమ్ము ఆరోగ్య అవగాహనా సాధస్సు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రొమ్ము ఆరోగ్య' అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు ఫ్యూజీ ఫిల్మ్ ఆధ్వర్యంలో ముప్కాల్ మండల కేంద్రంలోని న్యూ హరిజోన్స్ పాఠశాలలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫ్యూజి ఫిల్మ్ మేనేజర్ నవ్య శ్రీ పాఠశాల ఉపాధ్యాయులకు రొమ్ము క్యాన్సర్ పై తగిన సూచనలను అందించారు. అనంతరం పాఠశాల యాజమాన్యంకు ఫిల్మ్ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల కరస్పండెంట్ భూస రత్నాకర్, పాఠశాల అధ్యాపక బృందం, ఫ్యూజి ఫిల్మ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు సాధించిన విద్యార్థినులు

**సూర్య మోపాల్**

రాష్ట్ర స్థాయి సీఎం కప్ రెజ్లింగ్ పోటీల్లో మంచిప్ప జడ్పీఎచ్ఎస్ విద్యార్థినులు పథకాలు సాధించి సత్తా చాటారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 21నుంచి 23వరకు జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా రెజ్లింగ్ 40కేజీల విభాగంలో ఆర్. రాజేశ్వరి వెండి పతకం, 43కేజీల విభాగంలో ఏ. సృజన రాజత పతకం సాధించారు. వీరిని ఎంఈవో గేమ్ సింగ్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పీఈటీ దేవేందర్, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని కోరారు.

## మందర్నాలో 'మన ఇసుక వాహనం' ప్రారంభించిన తహసీల్దార్

**సూర్య బోధన్**



మందర్నాలో 'మన ఇసుక వాహనం' ఆన్‌లైన్ సేవలను ఇన్‌చార్జి తహసీల్దార్ అనూష ప్రారంభించారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులందరు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఇసుక సరఫరాలో పారదర్శకత కోసం ఈ కార్యకమ్రం చేపట్టామన్నారు. కార్యక్రమంలో మందర్నా సర్పంచ్ గంగాధర్, వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్, రవి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఆనంద్, జిపివో సంగమేశ్వర్, విఆరఏలు శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ బాధితులకు అండగా ఉంటుంది, పదివేల విలువైన ప్రోటీన్ పౌడర్ అందజేత

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో రక్తహీనతతో బాధపడుతున్న మహిళల కోసం జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ సూచనల మేరకు పదివేల రూపాయల విలువైన ప్రోటీన్ పౌడర్ ను జిల్లా కార్యదర్శి,జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి గారికి ఐవిఎఫ్ యువజన విభాగం నాయకులు ఎర్రం చరణ్ గుప్త, ఎర్రం ఈశ్వర్ గుప్తా సహకారంతో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ సమాజంలోని పేదలు,బాధితులకు ఎల్లవేళలా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)అండగా ఉంటుందని, ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,ఐవిఎఫ్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త గారి మార్గదర్శకత్వంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.మానవ జీవితానికి సేవతోనే సార్థకత ఉంటుందని, ఆ మార్గంలోనే ఐవిఎఫ్ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి,సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అంతంపల్లిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామ సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి చెప్పారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలు నూతన పాలకవర్గ సభ్యులు తొలి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ సమస్యలను పరిష్కరించాలని, వేసవినీ దృష్టిలో ఉంచుకొని మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలని కోరారు. ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను సర్పంచ్ గ్రామస్తులకు వివరించారు. గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తుల సహకారం అవసరమని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యానిర్వాహణాధికారి మహేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## వేల్పూర్ లో భారీ వర్షం

**సూర్య వేల్పూర్**



మండల కేంద్రంలోని మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షల వల్ల రైతులు తీవ్రం గా నష్టపోతున్నారు. చేతికి వచ్చిన పసుపంట నేలపాలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల వల్ల చెట్లు నేలకొరిగాయి. మామిడి తోట రైతులు పూతరాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఈ అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల అందజేత

**సూర్య రెంజల్**




బ్యాంకులో ఇన్సూరెన్స్ చేసుకొని మరణించిన కుటుంబ బాధితులకు చెక్కులను అందించినట్లు ఆర్ ఎం మహేశ్వర్ తెలిపారు. మంగళవారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు స్థానిక సర్పంచ్ గయాసోద్దీన్ ఆధ్వర్యంలో చెక్కులను అందజేశారు. ఎస్బిఐ బ్యాంకులో పీఎం యువజన పథకంలో భాగంగా ఇన్సూరెన్స్ చేసుకున్న బాధితుల మరణం పొందడ ంతో, బాధిత కుటుంబ నామినీ కి ఒకరికి రెండు లక్షల రూపాయల చొప్పున రెండు చెక్కులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాటాపూర్ బ్రాంచ్ మేనేజర్ పాటిల్, ఉప సర్పంచ్ నాగేష్, మాజీ సర్పంచ్ కలీం బేగ్, మాజీ సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ బేగ్, మాజీ ఎంపీటీసీ అసద్ బేగ్, ఎస్బిఐ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## ముప్కాల్ లయన్స్ క్లబ్ కు అవార్డులు

**సూర్య బాల్కొండ /ముప్కాల్**




ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ద్వారా ముప్కాల్ లయన్స్ క్లబ్ కు అవార్డులు వచ్చినట్లు ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జక్కుల శ్రీనివాస్ తెలిపారు. ఈ మధ్యకాలంలో ముప్కాల్ లయన్స్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలను గుర్తించి అవార్డులను ప్రధానం చేసారని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసారు,అంగన్వాడీ సూపర్ వైజర్ రమాదేవి మాట్లాడుతూ...కమిటీ యొక్క విధులు బాధ్యతలు తెలుపుతూ సున్నా నుంచి 18 సంవత్సరాలలో పిల్లలందరికీ ఎటువంటి హింస గురికాకుండా శారీరక మానసిక శారీరకంగా ఎటువంటి హింసకు గురికాకుండా భావి భారత పౌరులుగా ఎదగడానికి వారి హక్కులకి భంగం వాటిల్లకుండా ఈ కమిటీ సపోర్ట్ చేయాలని గ్రామంలో పిల్లల పట్ల నిరంతరం పర్యవేక్షణ ఉండాలని పిల్లలకు కావలసిన సపోర్ట్ అందించాలని కోరడం జరిగింది



అన్నారు,తదనంతరం సామూహిక సీమంతాలు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి 1000 డేస్ గోల్డెన్ డేస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది ప్రతి పిల్లలు పుట్టబోయే ప్రతి పిల్లలు పుట్టిన ప్రతి పిల్లను కూడా శారీరక మానసిక నైతికంగా మేధోపరంగా భాషాపరంగా సాంస్కృతికపరంగా సృజనాత్మక పరంగా సంపూర్ణ వికాసం కలిగిన బిడ్డలుగా తయార వ్వాలని పౌరులుగా తయారుచేసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని దీనికోసం నిరంతరం కమిటీలు పర్యవేక్షించాలని అంగన్వాడీ టీచర్లు తల్లులు సపోర్ట్ ఇవ్వాలని కోరడం జరిగింది తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాట్ల గంగప్రవీన్,ఉప సర్పంచ్ టీ.ఉదయ్ కుమార్, అంగన్వాడీ సూపర్ వైజర్ రమాదేవి, వీడీసీ చైర్మన్ రాజబాబు గంగామల్లు,ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సెక్రెటరీ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు , ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మోతిబిందు శిబిరం

**సూర్య బోధన్**



పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో మంగళవారం కోటగిరి లయన్స్ క్లబ్ వారిచే ఉచిత మోతి బిందు శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 118 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా 20 మందికి మోతి బిందు గుర్తించి బోధన్ లైన్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, కోటగిరి లైన్స్ క్లబ్ కార్యదర్శి నార్ల శ్రీనివాసరావు, కోశాధి కారి గోగినేని హనుమంతరావు, స్థానిక సర్పంచ్ భర్త సంజయ్, ప్రశాంత్, అంకుష్ స్వామి, వైద్య సిబ్బంది హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ పోచీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఫలితాలు సాధించి, ఉన్నత శిఖరాలను అవరోధించాలి

**-ఎంఈఓ ఆంజనేయులు**

**సూర్య రెంజల్**




పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం పాఠశాల వీడ్కోలు సమా వేశాన్ని ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎంఈఓ పాల్గొని మాట్లాడుతూ.... మంచి ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అవరోధిస్తే వారి జీవితం బంగారుమయంగా ఉంటుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్త ఉండాలన్నారు. మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు, గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి లలిత, ఉపసర్పంచ్ మానస, నీలా-దూపల్లి ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, ఆదినారాయణ, పిఆర్టీయు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, గంగాధర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య రాజంపేట**

రాజంపేట ఎంపీడీవో బాలకృష్ణ మంగళవారం తెలంగాణ పంచాయతీ సెక్రటరీ సెంట్రల్ ఫోరం క్యాలెండర్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం మండల కార్యాలయంలో నిర్వహించబడింది. పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి ఈ క్యాలెండర్ ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో జబెర్, సూపరింటెండెంట్ జనార్దన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవం తంగా అమలు చేయడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని ఎంపీడీవో అన్నారు



## షబ్బీర్ ని విమర్శించే నైతిక హక్కు వెంకటరమణారెడ్డికి లేదు

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టి శంకర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ సలహాదారులుగౌరవ మహమ్మద్ షబ్బీర్ అలీ ని విమ ర్శిస్తే ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి గారిని గ్రామాల్లో తిరిగని ఇవ్వమని ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టి శంకర్ డిమాండ్ చేశారు......... ఈరోజు కామారెడ్డి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద వర్గాల అందరికీ పది సంవత్సరాల్లో రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతున్న పేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలో రాగానే మొట్టమొదటిగా రేషన్ కార్డు ఇచ్చి ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ది అందులో భాగంగా కామారెడ్డి నియోజక వర్గంలో దళిత వర్గాలకు మహమ్మద్ షబ్బీర్ అలీ ఎంతో కృషిచేసి రు...... కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు హే దళితవాడలో ఇప్పటివరకు ఏ ఒక్క అభివృద్ధి కూడా చేయ లేదు కానీ మొహమ్మద్ షబ్బీర్ రెడ్డి దళితవాడలోనే ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి మంజూరు చేసిన ఘనత మహమ్మద్ షబ్బీర్ అలీది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మహమ్మద్ షబ్బీర్ అలీ పై విమర్శ లు చేస్తే ఊరుకునేది లేదని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ దప్పు రవి రామగల్ల నాగరాజు సునీల్ కుమార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కష్టాలు తీర్చాలి

**-తెలంగాణ రైతు సంఘం వినతి**

**సూర్య నవీపేట్**



యూరియా కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ప్రభు త్వం ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఆన్లైన్ బుకింగ్ ప్రవేశపెట్టింది. కానీ సాంకేతిక సమస్యలు మరియు అవగాహన రాయిత్యం వల్ల ఓటీపీలు రాకపోవడం, నిలువ లేకపోవడంతో రైతులకు తీవ్ర కష్టాలు తప్పడం లేదని, యూరియా కొరతను నివారించి, పాత పద్ధతినే కొనసాగించాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్ మాట్లాడుతూ. ఫర్టిలైజర్ యాప్ వాడకం తెలియని చిన్న రైతులకు, చదువు రాని వారికి ఇబ్బందులు కలగకుండా పాత పద్ధతిని కొనసాగిస్తూ యూరి యా అందజేయాలని డిమాండ్ చేశారు. మండల స్థాయి, గ్రామస్థాయిలో తగినంత యూరియా నిలువ ఉండేలా ఎరువుల దుకాణాల వద్ద తనిఖీలు చేసి దళారుల బారిన పడకుండా చూడాలని సూచించారు. రైతులు పంట పొలాలను వదిలి ఎరువుల కోసం పడిగాపులు కాయాల్సి రావడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకు రైతుబంధు నిధులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం సుధాకర్, ఎస్ గోపాల్, ఏం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**సూర్య- ఐక్కనూర్**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాణ్య మైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, కోరుతూ మంగళవారం టీజీవీపి మండల అధ్యక్షుడు దేవుని భరత్ రాజు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపా ధ్యాయురాలు భవానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మేను ప్రకారం భోజనాన్ని అందించాలని, మధ్యాహ్న భోజనంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్, యోగేష్, అభి,ఓంకార్, ధనుష్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలి

**సూర్య రెంజల్**



ప్రయాణం చేసే సమయంలో రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్సై చంద్రమోహన్ సూచించారు.రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట చౌరస్తాలో రోడ్డు భద్రత వారోత్సవాల్ల భాగంగా విద్యార్థులతో కలిసి అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిజామాబాదు పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు ఆరైవ్ అలైవ్ అనే ప్రోగ్రాం లో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలు టూ వీలర్ మీద పోయే టప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, తాగి వాహనాలు నడపడం, పరిమితికి మించి ప్యాసింజర్లను నింపి ఆటోలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుళ్లు శ్రీనివాస్, నరసయ్య, నీరజ, రాశి, జీవన్, ప్రజలు, యువత, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో 25 ను సవరించాలని ఉపాధ్యాయుల నిరసన

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని శెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టీటీ యూని యన్ ఉపాధ్యాయులు మంగళవారం జీవో 25 ను సవరించాలని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి రాములు మాట్లాడుతూ జీవో 25 ను సవరణ చేస్తూ వెంటనే రేషనలైజేషన్ చేపట్టాలన్నారు.5 డిఏలు ప్రకటించి 51 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సీ వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశా రు.ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సర్దార్ రాథోడ్,జిల్లా కార్యదర్శి దామోదర్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ భేటీ..!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళ వారం ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్న గారిని హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మున్సిపల్ అభివృద్ధికి ఎమ్మెల్యే గారి సహాయ సహకారాలు ఎంతో అవసరమని, నిధులు మంజూరు చేసి ఎల్లారెడ్డిని ఉత్తమ మున్సిపా లిటీగా తీర్చిదిద్దడానికి కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తీసుకువచ్చి పట్టణంలోని



ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వినతి చేశారు. దీనికి స్పందించిన మదన్ మోహన్ రావు, మున్సిపల్ పాలకవర్గానికి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, గతంలో లేని విధంగా ఎల్లారెడ్డిని అభివృద్ధి చేస్తామని, రాబోయే కాలంలో రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా నిలపడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ , మతమాల సర్పంచ్ విజయ్ , మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్, కౌన్సిలర్ ఎరుకల దశరథం కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, రఫీ, మాజీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఇతర నాయకులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి అభివృద్ధి కోసం అందరూ ఏకమై ముందుకు సాగాలని సంకల్పించారు.

---

## ఉక్రెయిన్ పార్లమెంటరీ ఫ్రెండ్లిప్ గ్రూప్ టీం లీడర్ గా ఎంపీ అర్వింద్

**- తెలంగాణ నుంచి టీం లీడర్లుగా ముగ్గురికి అవకాశం**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పార్లమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉక్రెయిన్ దేశానికి సంబంధించిన పార్లమెంటరీ ఫ్రెన్షిప్ గ్రూప్ టీం లీడర్ గా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి నియమితులయ్యారు. ఈ ఫ్రెండ్షిప్ గ్రూప్ ద్వారా భారత్, ఉక్రెయిన్ దేశాల మధ్య పార్లమెంటరీ స్థాయిలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, పరస్పర సహకారాన్ని పెంపొందించడం, అలాగే విద్య, వాణిజ్యం, సాంస్కృతిక రంగాలలో సహకార అవకాశాలను విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అర్వింద్ టీం లీడర్ గా ఉన్న ఈ గ్రూపులో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ - రాజ్యసభ(ఎన్ఎమ్), లక్ష్మీకాంత్ పప్పు నిషాద్



లోక్సభ (ఎస్పీ), అమర్ శరద్రావ్ కాలే లోక్సభ (ఎన్సిపీ -ఎస్పీ), ఖలీలుర్ రహమాన్ లోక్సభ (ఎఐటీసీ), హనుమాన్ బేనివాల్ - లోక్సభ (ఆర్ఎల్పి), డా. ప్రభా మల్లికార్జున్ - లోక్సభ (కాంగ్రెస్), శివమంగళ్ సింగ్ తోమర్ లోక్సభ (బీజేపీ), ఐ.ఎస్. ఇన్బదురై రాజ్యసభ(ఎఐఎడీఎమ్కే), రణదీప్ సింగ్ సుర్జేవాలా రాజ్యసభ (కాంగ్రెస్), సదానంద్ మాలు తనవాడే - రాజ్యసభ (బీజేపీ) సభ్యులుగా ఉన్నారు. ఈ ప్రతిష్టాత్మక బాధ్యతకు ఎంపిక కావడం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు గర్వకారణం. అర్వింద్ ధర్మపురి ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచుతారని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ బాధ్యతలు అప్పగించిన ఒందుకు ప్రధాని మోదీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజులకు ఎంపీ అర్వింద్ ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ నుంచి కువైట్ టీం లీడర్ గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఒమన్ టీం లీడర్ గా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ టీం లీడర్లుగా ఎంపికయ్యారు.

---

## తెలంగాణ ఇన్నోవేషన్ పంచాయతీ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశీష్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ఇన్నోవేషన్ పంచాయితీ పోస్టర్ల ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. టీజేఐసీ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణ ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎన్నో వేషన్ నిర్వహించబోతోంది కామారెడ్డి నిజామాబాద్ నిర్మల్ జిల్లాలకు సంబంధించిన యువతను ప్రోత్సహించడానికి ఈనెల 28న ఇన్నోవేషన్ పంచాయతీ పేరుతో నిజామాబాద్ హైట్ టవర్లు ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నారు టీజీఏసి



కామారెడ్డి జిల్లా సెంటర్ గా స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఉన్నందున వారి ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఇండస్ట్రియల్ అధికారి, జిల్లా సైన్స్ అధికారి, ఖ్యా=యా, జుఖా , ఇతర టీజీఏసి మెంబర్స్ ఆర్కే కళాశాల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి ప్రిన్సిపల్స్ విద్యార్థులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని యువత ఎవరైనా నూతనంగా ఆవిష్కరణలు చేపట్టే ఆలోచన ఉన్నవారు 28 నిజామాబాద్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని సహకారం తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.

---

# నిబంధనలు పాటించకుంటే ఆసుపత్రులపై చర్యలు

**- ఐదు రెన్యువల్ 20 కొత్త ఆసుపత్రులకు అనుమతులు మంజూరు**

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం మంగళ వారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డిఆర్ఏ కమిటీ చైర్‌పర్సన్, కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సమావేశంలో జిల్లా వైద్య ఒ ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్ కమిటీకి నివేదిక సమర్పిస్తూ, ఇప్పటివరకు జిల్లాలో 178 ప్రైవేట్ హాస్పిటల్స్, ల్యాబ్‌లు, ఫిజియోథెరపీ సెంటర్లు, స్కాన్ సెంటర్లకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, కొత్త అనుమతులు , రీన్యువల్స్ కోసం 36 ఆసుపత్రుల నుండి దరఖాస్తులు అందినట్లు వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు దరఖాస్తులపై స్థల పరిశీలనలు నిర్వహించాలని ఆదేశించగా, తనిఖీల అనంతరం చెక్‌లిస్టులను



కార్యాలయానికి సమర్పించారు. అందులో ఐదు రీన్యువల్ దరఖాస్తులు ,ఇరవై కొత్త ఆసుపత్రుల దరఖాస్తులు క్లినికల్ ఇష్టబ్లిషమెంట్స్ యాక్ట్ 2010 ప్రకారం అవసరమైన పత్రాలతో సమర్పించబడి ఉన్నట్లు నిర్ధారించబడింది. మిగతా పదకొండు ఆసుపత్రులు సరైన పత్రాలు సమర్పించనందున వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కమిటీ సభ్యులతో చర్చించిన అనంతరం ఐదు రీన్యువల్స్, ఇరవై కొత్త ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయాలని నిర్ణయించారు. జిల్లా డీఎంహెచ్ఓ అనుమతి లేకుండా ఎటువంటి కొత్త హెల్త్ ఫెసిలిటీ ప్రారంభించకూడదని, నడపకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో పదివేల నుండి యాభై వేల రూపాయల వరకు జరిమానా విధించడం లేదా ఆ సంస్థలను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, ఖుశ్రీ న్రా నరసింహా రెడ్డి, ఐఎంఏ అధ్యక్షుడు కార్యదర్శి డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మల్లికార్జున్, అడిషనల్ ఎస్పీ, బి.ఓలు డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ విద్య, డాక్టర్ రోహిత్, డెమో వేణుగోపాల్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

---

## ఇంటర్, పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**- జిల్లాలో ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఏమైనా సందేహాలు, సలహాలు సూచనలకు 9866143782, 9948164514 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలి**

**- ఇంటర్ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు**

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇంటర్, పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. మంగళవారం చీఫ్ సెక్రెటరీ సంబంధిత ఉన్నతాధికారులతో కలసి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు , సంబంధిత శాఖల అధికారులతో పదవ తరగతి,, ఇంటర్మీడియట్ (ప్రథమ ఒ ద్వితీయ సంవత్సరం) పబ్లిక్ పరీక్షల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్ల పై సమగ్ర శిక్ష పీఎం ఎస్ ఎచ్ అర్ ఐ పథకాల కింద జిల్లాల వారీగా వ్యయాల పురోగతిని ,విద్యార్థులకు ఉదయపు అల్పాహారం అందించేందుకు సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు భూముల గుర్తింపు పై టీజ?విడీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సివిల్ పనుల పురోగతి స్థితి , వై ఐ ఐ అర్ ఎస్ కు సంబంధించిన భూ సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రెటరీ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, కేంద్రాల వద్ద సౌకర్యాలు, సమన్వయం పై దృష్టి సారించాలని, విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సమర్థవంతంగా సన్నద్ధం చేయడానికి చేపట్టాల్సిన అకాడెమిక్ చర్యలపై చర్చించారు. జిల్లా స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్యదర్శి పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్, మార్చ్- 2026 సంబంధించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ,పరీక్షలు జరిగే సమయంలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని 163 ఎఅం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 9013, రెండవ సంవత్సరం విద్యార్థులు 8940 హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందనీ చీఫ్ సూపరెండెంట్లు నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పాటించాలని సూచించారు. ప్రశ్నపత్రాల భద్రత, సమయపాలన, పర్యవేక్షణ వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే, జిల్లా పరిపాలన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని , అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు వచ్చే నెల మార్చి 14 వ తేదీ నుండి ఎప్రిల్ 16 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష ప్రారంభానికి ముందుగానే విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, మొబైల్ ఫోన్ లు ఎట్టి పరిస్థితుల్లో పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, పరిశుభ్రమైన వాతావరణం తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం కావడంతో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, గతం లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండ జాగ్రత్ర వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో Adl SP, షేక్ సలాం, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, డీఈఓ రాజు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ –ముస్లింల ఐక్యతకు చిహ్నం దర్గా

**- 800 ఏళ్ల చరిత్ర కలిగిన దర్గా తొలగింపు హేయమైన చర్య - వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా దర్గా తొలగింపు చట్టవిరుద్ధం**

**- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శలు**

**సూర్య, వేములవాడ**

కాంగ్రెస్ ప్రభుత్వంలో వేములవాడ ఆలయంలోని దర్గాను వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా తొలగించడం హేయమైన చర్యఅని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శించారు. మంగళవారం ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు వేములవాడ లోని ప్రఖ్యాత 800 సంవత్సరాల చరిత్ర కలిగిన హజ్రత్ తాజుద్దీన్ ఖాజా బక్ష్ వార్ రహ్మేతుల్లా అలైహి దర్గా ను దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు కూల్చివేశారనే సమాచారం మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం కార్పొరేటర్లు ఆతిన ఆతిఫ్, ఇబ్రహీం, మొహసీన్ మొహియుద్దీన్, మాజిద్ హుస్సేన్ లతో కలిసి వేములవాడకు వెళ్లారు. జరిగినటువంటి యావత్ అంశాన్ని బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి ఫోన్లో వివరించినట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో ఫోన్ లో మాట్లాడారు. దర్గాను కూల్చివేయలేదని, రెనోవేషన్ కోసం గోడలను మాత్రమే తొలగించామని, ఎమ్మెల్యే అబద్ధం చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఉన్నానని, రేపు లేదా ఎల్లుండి క్షేత్ర స్థాయిలో వెళ్లి దర్గాను పరిశీలిద్దామని, గుడి రెనోవేషన్ పనులు జరుగుతుండటంతో గుడి పరిసరాల్లోకి ఎవరిని అనుమతించడం లేదని, తాను వచ్చాక, జిల్లా అధికారులతో కలిసి పరిశీలన చేద్దామని ఎమ్మెల్యే శ్రీనివాస్ చెప్పారని తెలిపారు. ఈ అంశంపై తాను వక్స్ బోర్డు చైర్మన్ తో మాట్లాడానని వక్ఫ్ బోర్డు చైర్మన్ అహ్మతుల్లా హుస్సేని దర్గా కూల్చివేసిన అంశం వక్ఫ్ బోర్డుకు సమాచారం లేకుండానే చేశారని చెప్పారన్నారు. ముతవల్లి



ఇఫ్తేఖార్ హుస్సేన్ నిర్వాకం వల్లనే ఈ ఘటన జరిగిందన్నారు. ముతవల్లి షిప్ నుంచి తొలగిస్తామని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చైర్మన్ చెప్పారని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ వక్ఫ్ చట్టం ప్రకారం 800 సంవత్సరాల చరిత్ర కలిగిన దర్గాను అక్కడి నుంచి కూల్చివేసిన తొలగించాలని కుట్రలు చేసిన అది చట్ట ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని, పురాతనమైన దర్గాను గనుక తొలగిస్తే సెక్యులర్ హిందువులు, ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తే భక్తుల ఆగ్రహానికి గురవుతారని చెప్పారు. దర్గా మూతవల్లి ఇఫ్తే కార్ హుస్సేన్ డబ్బులకు అమ్ముడుపోయి దర్గాను తొలగించాలని, ఎన్ఓసి ఇచ్చినట్లు ప్రాథమికంగా సమాచారం స్థానికుల నుంచి తమకు వచ్చిందన్నారు. అది దర్గా కాదు చిల్లా ముబారక్ అని ఎన్ఓసి ఇచ్చినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుందని, దర్గా ముతవల్లి తన ఈమాన్ విశ్వాసాన్ని అమ్ముకొని ఈ లెటర్ ఎమ్మెల్యేకు, ఎండోమెంట్ శాఖకు ఇచ్చాడని, ఇచ్చినటువంటి ఎన్ఓసీని చూపెట్టాలని దర్గా ముతవల్లిని తాము కోరగా, వచ్చి చూపెడతానని ముతవల్లి ఇఫ్తేఖార్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడని, ఎప్పటికైనా ఇఫ్తే ఖార్ హుస్సేన్ కు ప్రజల నుంచి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. దర్గా సంరక్షణ బాధ్యతలు చేపట్టే ముతవల్లికి ఎన్ఓసి ఇచ్చే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు స్పందించి తక్షణమే దర్గా ముతవల్లి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 17, 2025 రోజున ఫైల్ నెంబర్ 11508/పీఆర్వోటి/కెఎం ఎన్ఆర్/2008/సప్లై ద్వారా వక్ఫ్ బోర్డు సీఈవో రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కు సర్క్యులర్ నోటీసును పంపించారన్నారు. దర్గాకు సంబంధించి వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా ఎలాంటి రెనోవేషన్ చేయడం, కూల్చివేయడం, ఎవరికి లీజుకు ఇవ్వడం వంటివి చేయకూడదని సర్క్యులర్ నోటీసులో స్పష్టంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఇలా అసత్యాలు చెప్పడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతుందన్నారు. ఎన్నికల్లో సెక్యులర్ వాదులుగా వచ్చి ముస్లింల, సెక్యులర్ వాదుల ఓట్లు దండుకొని, చారిత్రక మతపరమైన కట్టడాలను, ఇష్టారాజ్యంగా ఎలా కూల్చి వేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కనుసన్నల్లోనే ఈ నిర్మాణ పనులు జరుగుతుండగా, ఎమ్మెల్యే కు సమాచారం లేకుండా దర్గా ఎలా కూలుతుందని విమర్శించారు. పవిత్ర రంజాన్ మాసంలో దర్గాలను కూల్చివేయడం, ముస్లింల మనోభావాలు దెబ్బతీయడం వంటి ఘటనలు చూస్తుంటే, అసలు ఆది శ్రీనివాస్ కాంగ్రెసా లేక ఆర్ఎస్ఎస్సా అర్థం కావడం లేదన్నారు. వేములవాడలో ప్రజాస్వామ్యం ఉందా లేదా అనే అనుమానం కలుగుతోందన్నారు. సంఘ్ పరివార్, బిజెపి నేతలకంటే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రమాదకరమైన వ్యక్తి అని అర్థమవుతుందన్నారు. తొలగించిన స్థానంలో దర్గాను పునర్ నిర్మాణం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

## కోల్ ఇండియా మాదిరిగా పే-అప్ గ్రేడేషన్ సింగరేణిలో చెల్లించాలి

**-సిఎంఓఏఐ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనగోటి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కోల్ ఇండియా మాదిరిగా పే-అప్ గ్రేడేషన్ సింగరేణి సంస్థలో అధికారులకు చెల్లించాలని అధికారుల సంఘం(సిఎంఓఏఐ) సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సింగరేణిలో అధికారుల సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ-1 జీఎం దొనకొండ లలిత్ కుమార్ వినతిపత్రం అందజేశారు. పి.ఆర్.పి చెల్లింపులను వెంటనే సింగరేణి లో అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ప్రకటించిన ఇతర భత్యాలు అధికారులకు కూడా అమలు చేయాలని, వివిధ పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలని, ఛార్జ్ షీట్ విచారణలను పారదర్శకంగా నిర్వహించి త్వరితగతిన ముగించాలని, ఇతరత్ర సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం ఆర్జీ-1 ఏరియా ప్రెసిడెంట్ బి. మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ లు విష్ణు,పెరుమాళ్ళ శ్రీనివాస్, సెక్రటరీ కోలా మల్లేశం, జాయింట్ సెక్రటరీలు దామోదర్, అంజయ్య, క్రాంతి కుమార్, పాల్గొన్నారు.

## పరుమళ్ల మీదుగా ఎల్లారెడ్డికి బస్సులు నడిపించాలి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రం నుండి పర్మల్లా మీదుగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి ఆర్టీసీ బస్సులు నడిపించాలని మంగళవారం శెట్పల్లి గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సర్పంచులు కామారెడ్డి డిపో ఆర్టీసీ డియం దినేష్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ లింగమూర్తికి గ్రామ పంచాయతీల తీర్మానలతో కూడిన వినతి పత్రం అందజేశారు. సర్పంచులు మాట్లాడుతూ ఎల్లారెడ్డికి మా గ్రామ ప్రజలు అవసరాల నిమిత్తం వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురుకోం టున్నారని వారికి విన్నవించారు.మా గ్రామాల మీదుగా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను కోరడంతో, వారు బస్సు నడుపుటకు సానుకూలంగా స్పందించారిని పేర్కొన్నారు.ఆర్టీసీ డియంను కలిసిన వారు అయ్యపల్లి సర్పంచ్ గోనే లింగం,పరుమళ్ల సర్పంచ్ గడ్డం బాబాయ్ నరేష్,ఎక్కపల్లి సర్పంచ్, అంజగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసింది

**-జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న,మామిడి తోటలను రైతులు బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలతో మొక్కజొన్న,మామిడి తోట పంటలకు నష్టం వచ్చిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసిందని రైతులకు సరైన సమయానికి రైతుబంధు,24 గంటల కరెంటు ఇవ్వడంలో విఫలమైందని అన్నారు.రైతు ద్రోహి ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిపోతుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం పంట నష్ట పరిహారాన్ని రైతులకు వెంటనే అందజేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు,పార్టీ నాయకులు రామపతి రావు,రాజేందర్ గౌడ్,ప్రశాంత్ రావు,కన్నక మహేందర్,సత్యం గౌడ్, సంతోష్ రావు,గంగారం,లక్ష్మణ్,రాంరెడ్డి, రైతులు గడ్డం మల్లారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రంలో నిర్మాణం పూర్తి అయ్యి, ప్రారంభోత్సవం చేసి, ప్రస్తుతం తాళంవేసి మూసి ఉన్న అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలి

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం**

**సూర్య, కొత్తపల్లి,కరీంనగర్ రూరల్**



ప్రస్తుతం పద్మానగర్‌బిచింతకుంట పరిధిలో రాజీవ్ గృహ కల్ప ఇండ్లను ఆనుకొని ఉన్న నూతన అంబేద్కర్ భవనం గత 3 సంవత్సరాల క్రిందట నిర్మాణం-పూర్తి అయ్యిఉంది. దాని కోసం ప్రభుత్వాలు కోట్లు ఖర్చుచేసి అధునాతన పద్ధతీలో ఆ యొక్క భవనం నిర్మించినారు. అప్పుడు ఉన్నటువంటి మంత్రివర్యులు గారి చేతుల మీదుగా దానికి పారంబోత్సవం కూడా చేయటం జరిగింది. తరువాత రోజు నుండి ఆ భవనానికి తాళం వేసినారు. ప్రస్తుతం నేటి దినం వరకు కూడా అది నిరుపయోగం గానే ఉన్నది. కావున అట్టి నూతన అంబేద్కర్ భవనాన్ని వినియోగం లోకి తీసుకు వచ్చి, లిపూర్వం నుండి దళితుల-అభివృద్ధి కోసం, శ్రేయస్సు కోసం ఆహర్నిషలు పాటు పడుతూ ఉన్న ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (రీ. నెం/1033/77) తో రిజిస్టార్ కాబడిన కరీంనగర్ జిల్లా కమిటికి అట్టిభవన నిర్వాహణక వినియోగ బాధ్యలు అప్పజెప్పగలనిలి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ మరియు జిల్లా ఇంచార్జ్ వంతడుపుల సంపత్ గార్లు జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ భవనాన్ని -సద్వినియోగం చేసుకొనుటకు మేము అన్ని విధాల కృషి చేస్తామని తెలిపారు, లేని పరిస్థితిలో ప్రభుత్వమే చొరవ చూపి దాని నిర్వాహణ ఉ పాలన బాధ్యతలు తీసుకొని అట్టి అంబేద్కర్ భవనాన్నీ వినియోగంలోకి తీసుకురాగలరని, ప్రజలకు చేరువ చేయగలరని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు మాడుగుల ఓదెలు, బూత్కూరు కాంత, గొట్టే అర్జున్. ఎలుకపెల్లి సుధీర్, జనార్ధన్, ఎలుకపెల్లి తిరుపతి. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బెల్లయ్య నాయక్‌కు రాజ్యసభ స్థానం కల్పించాలి

**సూర్య రాజంపేట**



లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగ్లోత్ వినోద్ కుమార్ నాయక్, డాక్టర్ బెల్లయ్య నాయక్‌కు రాజ్యసభలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని రాష్ట్ర సాధన వరకు పోరాడిన నాయకుడని ఆయన పేర్కొన్నారు. "మాతాండలో మా రాజ్యం" నినాదంతో పాండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. ఆదివాసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో శిక్షణ శిబిరాలు నిర్వహించి నాయకులను చైతన్యవంతం చేశారని కొనియాడారు. పార్టీ కోసం ఉద్యోగాన్ని కూడా త్యాగం చేసిన బెల్లయ్య నాయక్‌ను గౌరవిస్తూ రాజ్యసభకు పంపాలని విజ్ఞప్తి చేశారు.